మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కాలేదు అప్పుడే ప్రభుత్వంపై విమర్శలు
- కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యోగ పరీక్షలో నాలుగుసార్లు పేపర్ లీకేజీలు
- ఎంపి ఎన్నికల్లో రెండు పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యం
- జిల్లా ఇంఛార్జ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ



మాట్లాడుతున్న జిల్లా ఇంఛార్జ్ , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ

**ఇటిక్యాల,జనవరి 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమం, ప్రజాస్వామ్యం, అభివృద్ధికి కట్టుబడుతుదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని మరో 15 రోజుల్లో రెండు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలు 4 సార్లు పేపర్ లీకేజీలు అయ్యాయని తెలంగాణ తల్లి సోనియాగాంధీ మాట ఇచ్చి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని త్వరలో జరిగే ఎంపి ఎన్నికల్లో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ 2 స్థానాలను కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని జిల్లా ఇంఛార్జి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం కొత్త ఎర్రవల్లి మండల కేంద్రంలో అలంపూర్ నియోజకవర్గంలోని పల్లె దవాఖానాలు, గ్రామ పంచాయతీ భవనాలు, కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం,మన ఊరు మనబడి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో కలిసి జోగులాంబ అమ్మవారి దర్శనం అనంతరం ఎర్రవల్లి మండల కేంద్రానికి చేరుకోగా స్థానిక సర్పంచ్ జోగుల రవి, నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రేన్ సహాయంతో పెద్ద గజమాలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి ఓపెన్ టాప్ జీపులో కార్యకర్తలతో కలిసి నూతన గ్రామ పంచాయతీకి చేరుకున్నారు. అనంతరం 20 లక్షలరూపాయలతో కొత్తగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే విజయుడు, జడ్పీ ఛైర్మన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఎర్రవల్లి సర్పంచ్ రవితో కలిసి జిల్లా ఇంఛార్జి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో అయితే ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ, నమ్మకం, రాజ్యాంగాన్ని నమ్ముకుంటుందని ఓడిన, గెలిచిన అన్ని వ్యవస్థలను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటర్లు దేవుళ్లని వారి నిర్ణయాన్ని శిరసా వహిస్తుందని ఈనాడు మొన్న జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు మళ్లీ మాటిచ్చామని పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కాలేదు. అప్పుడే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కనీసం సమయం కూడా ఇవ్వాలన్న ధ్యాస లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర దేశ ప్రజలందరికి తెలుసు అని చెప్పిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేసే తత్వం కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 25 లక్షల భూమిని నిరుపేదలకు పంచిందని ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు గుర్తుకొస్తుందని మళ్లీ ఇప్పుడు కూడా గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికి ఇవ్వడం జరుగుతుందని ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు చూస్తున్నామని ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఇంట్లో కోడలు పిల్లలు ఉన్నవారికి కొత్త రేషన్ కార్డులు ఒక్కటి కూడా ఇవ్వలేదని 65 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామాలలో అన్ని సౌకర్యాలు నిర్మాణం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని నీళ్లు, రోడ్లు, ఇండ్లు భూములు అన్ని వర్గాల ప్రజలకు అందివ్వడం జరిగిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణి, నియంత పాలన కొనసాగిందని తెలంగాణ వస్తే మన తలరాతలు మన పిల్లల రాతలు బాగుపడతాయని ఆశించామని కాని అలా జరగలేదని కుటుంబ పాలననే తెలంగాణలో రాజ్యమేలిందని దోపిడి, అవినీతి, నియంతృత్వంలో కెసిఆర్ తొమ్మిదిన్నర సంవత్సరాలు పాలించారని గుర్తు చేశారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని ఎడమకాల్వ రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు అధికారులతో మాట్లాడతానని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. అంతేకాక ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు అలంపూర్ ప్రజలు అండగా ఉండి ఉన్నత స్థాయికి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ఇంఛార్జి మంత్రి అండదండలతో జోగులాంబ గద్వాల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకెళ్లాలని మంత్రి దామోదర రాజనర్సింహ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు ఉన్నత విద్యావంతుడు, రాజకీయ అనుభవజ్ఞుడు సహకారంతో జిల్లాను అభివృద్ధిలో ముందుకు సాగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పేద వర్గాలందరికి అందజేస్తుందని గత ప్రభుత్వంలో పదేళ్లుగా రాష్ట్రం ఛిన్నాభిన్నమై ఆర్థిక వ్యవస్థ అంత మాత్రంగానే ఉండిపోయిందన్నారు. ఇకనుండి రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో రెండు ఎంపి స్థానాలను కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని రేపటి నుండే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సైనికులులా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రిని, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌ను పెద్ద ఎత్తున కార్యకర్తలు, శాలువా, పూల బొకేలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిన్నారెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, రాజీవ్‌రెడ్డి, షేక్షావలి ఆచారి, స్థానిక మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు సర్పంచ్ రవి, పోతురాజు, సోమనాద్రి, నీలి శ్రీనివాసులు, వెంకటేష్ యాదవ్, రుక్మానందరెడ్డి, మెడికల్ మద్దిలేటి, శ్యామ్‌రావు, మాజీ జడ్పీటిసి మద్దిలేటి, ప్రభాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మహిళా నాయకురాలు రాధా బజారన్న, యువరాజు, భాస్కర్‌రెడ్డి, అలంపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల కట్టడికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 27 ప్రభాతవార్త :** జిల్లాలో మాదక ద్రవ్యాల కట్టడికి పకడ్బందిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూల నకు పకడ్బంది చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అన్ని విద్యా సంస్థల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పోస్ట్ మెట్రిక్ వసతి గహాల కమిటీలు ఏర్పాటు చేసి నివేధిక ఇవ్వడమే కాకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు డ్రగ్స్ విషంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిఘా పెంచాలని జిల్లా డీఈఓ గోవిందరాజులును ఆదేశించారు. తెలంగాణ సాంస్కృతిక కళా బృందం, పోలీస్ కళాబృందంతో కలిసి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో వచ్చే కేసుల్లో మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చిన కేసులను రికార్డు చేయాలని అదే విధంగా జిల్లాలోని అన్ని మెడికల్ షాపుల్లో మత్తు పదార్థాల విషయంపై పర్యవేక్షణ ఉండాలని నిషేధిత మందులు విక్ర యిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి రవినాయక్‌కు సూచించారు. మాదక ద్రవ్యాల విషయంలో అటవీ ప్రాంతాల్లో నిఘా పెట్టాలని, వ్యవసాయ పొలాల్లో గంజాయి సాగు ఏమైనా జరుగుతుందా అనే దానిపై వ్యవసాయ విస్తీర్ణాధికారులు నివేధికలు ఇవ్వాలని వ్యవసాయాధికారికి ఆదేశించారు. మాదక ద్రవ్యాల కట్టడి కోసం ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, డీఈఓ గోవిందరాజులు, వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు రవినాయక్, పోలీస్ అధికారులు బి.మోహన్‌కుమార్, కృష్ణ కిశోర్, పార్థసారథి, నర్సింహ్ములు, బి.సుధాకర్, డీపీఓ కృష్ణ ఉన్నారు.

# నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 27 ప్రభాతవార్త:** ఏపిఎంలు, సిసిలు నిర్దేశించిన టారెట్లను వెంటనే పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సెర్ఫ్‌వింగ్‌కు సంబంధించిన డిపిఎం, ఏపీఎం, సిసిలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడతూ, ఎపిఓలు, సిపిలు తమతమ పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో చాలా అలసత్వం ప్రదర్శిస్తున్నారని, నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విఓ, ఎస్‌హెచ్‌జిల గ్రేడింగ్ ఎందుకు తక్కువగా ఉందని ప్రశ్నించారు. నెలకోసారి చేసే పనిపట్ల చిత్తశుద్ధి లేకపోతే ఎలాగని సిసిలపై అసహనం వ్యక్తం చేశారు. సిసిలపై ఏపిఎంల ఆజమాయిషీ ఉండడం లేదన్నారు. టార్గెట్లను 100 శాతం చేయకున్నా కనీసం 75 శాతమైనా చేయాలని సూచించారు. బ్యాంకు లింకేజీల విషయంలోనూ అందరి పనితీరు సంతృప్తిగా లేదన్నారు. మద్దూరు, కోస్గి సిసిలు వెంటనే టార్గెట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. మద్దూరు, కోస్గి, నర్వ, ఊట్కూర్, నారాయణపేట, మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాల టార్గెట్లను అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాల సిసిలు తమకు నిర్దేశించిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలన్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లా టార్గెట్ల పరంగా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. వచ్చే సమీక్షా సమావేశంలో మళ్లీ ఇదే తరహా అసంపూర్తి టార్గెట్ల వివరాలు ఉండరాదని ఆయన చెప్పారు. సమావేశంలో అడిషనల్ డిఆర్‌డిఎ అంజయ్య, డిపిఎంలు, ఎపిఎంలు,సిసిలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలపై దృష్టి సారించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్



**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 27 ప్రభాతవార్త :** పౌర పఠన కేంద్రాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శని వారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డలో ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థలో 2024,25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు మంచి సౌకర్యా లను కల్పించాలని చెప్పారు. ముఖ్యంగా పెద్దగ్రామ పంచాయతీలలో పౌర పఠన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నెలలోపు కనీసం 50 పౌర పఠన కేంద్రా లను ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని, ఇందుకు ముఖ్యమైన గ్రామపంచా యతీల ను గుర్తించాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. ప్రస్తుతమున్న పిల్లలు, మహిళలు గ్రంథాలయంలోపై అంతస్తులో మరో రెండు పెద్దహాల్స్ నిర్మిం చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలనిజిల్లా గ్రంథాలయసంస్థ సెక్రెటరీకి సూచిం చారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంతో పాటు, అన్ని గ్రంథాలయాలలో పోటీ పరీక్ష ల పుస్తకాలతోపాటు, మాగజైన్లనుఅందుబాటులో ఉంచాలనిఆదేశించారు.జిల్లా గ్రంథాల య సంస్థ సెక్రెటరీ మనోజ్‌కుమార్, డిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకవర్గ సభ్యులు గోవర్ధన్‌గౌడ్, వయోజన విద్య ఎపిఓ నుమాన్ హాజరయ్యారు.

## పు (పి) త్రోత్సాహం...

- తండ్రీ తనయుల చిరు దరహాసం



ఒకే సమాచారాన్ని ఇద్దరు చూస్తూ చిరునవ్వులు చిందిస్తున్న తండ్రీ తనయులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 27 ప్రభాతవార్త:** తండ్రి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి. తాను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కావాలనుకున్న తన చిరకాల వాంఛను నెరవేర్చిన తనయుడు ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి.అందునా తన చిరకాల ప్రత్యర్థి నాగం సమర్ధించిన మర్రిని మట్టి కరిపించిన జాయింట్ కిల్లర్. ఈ తండ్రీ తనయులు కలిసి తమ సొంత గ్రామం.... నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తిలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సందర్భంలో ఒకే వేదికను పంచుకున్నారు. ఒక సమాచారాన్ని ఇద్దరు చూస్తూ ఇలా చిరునవ్వులు చిందిస్తున్నారు. నిజమైన పు (పి) త్రోత్సాహం! అంటే ఇదే కాదా!.

# 30 ఏళ్లయినా టిఆర్ఎస్ అధికారంలోకి రాదు

- బిఆర్ఎస్ పార్టీ ఇక గతమే
- ప్రజా సమస్యల పరిష్కారానికే ఏకమయ్యారు
- బిఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లోనే బొందపెట్టారు
- కెటిఆర్, హరీష్‌రావు, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఆత్మవిమర్శ చేసుకోవాలి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 27 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈ మార్పు జరిగిందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత నాలుగు సంవత్సరాలలో ఏనాడు కూడా అర్థవంతమైన చర్చ జరగలేదని, ప్రజా సమస్యలపై ఏ విధమైన కార్యాచరణ చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో ఉన్న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ప్రజల్లోకి పోకుండా కీలుబొమ్మలుగా మారిపోవడంతో వార్డులలో అభివృద్ధి అంతా కూడా పేరుకుపోయిందని, నాటి మంత్రి కనుసన్నల్లోనే అన్ని కార్యక్రమాలు చేసేటువంటి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌పై శనివారం అవిశ్వాస తీర్మాణం పెట్టడం జరిగిందని, కౌన్సిల్ సభ్యులందరూ మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం ఒకటిగా నిలవడం శుభ పరిణామం అని ఆయన చెప్పారు. తమ తమ వార్డులలో అభివృద్ధి అటకెక్కిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి మాత్రమే అందరూ ఏకమైనట్లు ఆయన తెలిపారు. ఇక్కడ ఎవరు ఏ పార్టీలు మారలేదని కేవలం అభివృద్ధి నినాదంతో ఒక్కటిగా మారి అవిశ్వాస తీర్మాణానికి అనుకూలంగా ఓటు వేశారని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని రక్షించుకోవడమే లక్ష్యంగా, కీలు బొమ్మలా ఉన్నటువంటి ఛైర్మన్‌పై అవిశ్వాసానికిమద్దతుగా అందరూ ఏకమయ్యారని తెలిపారు. నిజం చెప్పాలంటే అలాంటి ఛైర్మన్ ఉన్నందుకు ఇన్నాళ్ల ప్రజలు బాధలు పడ్డారని, సమస్యలు పేరుకుపోయి, బాధ్యత గల కౌన్సిలర్లు దిక్కు తోచని పరిస్థితిలో ఇన్నాళ్లు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవంగా చెప్పాలంటే బిఆర్ఎస్ పార్టీ ఆలోచన విధానాలతో ప్రజలు విసిగిపోయి, ఆ పార్టీని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టారని, ఇప్పుడు ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించిందని ఆయన చెప్పారు. కాని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇంకా స్వేచ్ఛ లభించలేదని ఆయన తెలిపారు. గతంలో పార్టీలకతీతంగా వార్డుల్లో కౌన్సిలర్లు పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించలేకపోయారని, కౌన్సిలర్లందరు జవాబుదారీ కాబట్టి కనీసం ఈ ఒక్క సంవత్సర కాలమైనా, ప్రజల కోసం పని చేయాలనే సంకల్పంతో ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఎంఐఎం, బిజెపి కూడా ఏకం కావడం మహబూబ్‌నగర్ పట్టణానికి శుభ పరిణామం అని ఆయన స్పష్టం చేశారు. నా పరిధి మేరకు మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డు అభివృద్ధికి అధిక శాతం నిధులు మంజూరు చేయించుకొస్తామని, అన్ని రకాలుగా మహబూబ్‌నగర్ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఇంకా 30 సంవత్సరాలైనా ఎండిపోయిన బిఆర్ఎస్ పార్టీ అనే చెట్టు అధికారంలోకి రాదని, నీళ్లు పోసేందుకు ఎవరూ ఈ తెలంగాణ రాష్ట్రంలో లేరని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారని, వారు గతంలో చేసిన దౌర్జన్యాలకు, దోపిడీలకు గుణపాఠం చెప్పారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు క్యాంపు రాజకీయాలు చేసినా, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధానం అని కలిసికట్టుగా నేడు మహబూబ్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు చాటారని, ఇకనైనా కెటిఆర్, హరీష్‌రావు, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఆత్మ విమర్శలు చేసుకోవాలని, ఎంత ఇబ్బందులకు గురి చేసారో తెలుసుకోవాలని ఎందుకు ఇలాంటి పరిస్థితులు వచ్చాయో వారు గమనించాలన్నారు. ఇంకనైనా మీలో మార్పు రాకపోతే దేవుడుకూడా ఏమి చేయలేడని ఆయన తెలిపారు. ఇక బిఆర్ఎస్ పార్టీ గతం అని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అవశేషాలు ఇక కనిపించవని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్‌గౌడ్, మోయిన్‌అలి, స్వప్న లక్ష్మణ్ యాదవ్, అంజయ్య, బురుజు సుధాకర్‌రెడ్డి, షబ్బీర్ అహ్మద్, వడ్లరష్మిత, జి. సంధ్య, సి. గోవింద్, నర్సింహులు, శేక్ ఉమర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



అవిశ్వాసంపై నెగ్గిన కౌన్సిలర్లతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

# రాముడి పేరుతో బిజెపి మత రాజకీయాలు

- బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే దేశం నాశనమే
- జడ్చర్ల పట్టణాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తాం
- సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వంశీచందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 27 ప్రభాతవార్త:** బిజెపి శ్రీరాముడి పేరుతో తమ రాజకీయం చేస్తుందని మళ్లీ అధికారంలోకి వస్తే దేశం నాశనం అవుతుందని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచందర్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మతం పేరుతో రాజకీయం చేసే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మిని కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసిందని, అదే స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోరాడాలని కార్యకర్తలకు, నాయకులకు శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాహుల్‌గాంధీ సహకారంతో ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి కోరిక మేరకుజడ్చర్ల ప్రాంతాన్నిఇండస్ట్రియల్‌హబ్‌గా మారుస్తామని చెప్పారు.

**కార్యకర్తల వాళ్లే.. నేడు ఎమ్మెల్యే : ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జడ్చర్ల నియోజకవర్గం ప్రజల వల్లే తాను ఈ వేదికపై ఎమ్మెల్యేగా ఇలా నిలుచున్నానని ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేపట్టిన అవినీతి అక్రమాలు, భూదందాలు, ఇసుక అక్రమ రవాణాలు, నల్లమట్టి దందా అన్ని బయటకు తీస్తానని అక్రమార్కుల పని పడతామని చెప్పారు. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు 50 శాతం సీట్లు కేటాయిస్తామని చెప్పారు. అంతకు ముందు న్యూ బస్టాండ్ ఫ్లైఓవర్ నుంచి ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా వంశీచందర్‌రెడ్డికి, ఎమ్మెల్యేలకు గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షుడు శివసేనారెడ్డి పాల్గొన్నారు.



హాజరైన కార్యకర్తలు

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, జనవరి 27 ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. తోటపల్లి గ్రామానికి కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. శనివారం కల్వకుర్తి మండ లంలోని తోటపల్లి గ్రామ పంచాయతీలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, గ్రామ పంచాయతీ నూతన కార్యాలయం మరియు రైతు వేదికలను గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నిర్వ హించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 2 పథకాలు ఇప్పటికే అమలు చేశామని, మిగతా హామీలను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు.సర్పంచ్ పదవి కాలం ముగియనుండటంతో పలువురు సర్పంచ్‌లనుశాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి మాజీ జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గుమ్మకొండరాములు,రాకేష్‌శర్మ,దామోదర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశాదీప్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## యువతకు, ప్రభుత్వానికి సమన్వయకర్తగా వ్యవహరిస్తా

- పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్‌యుఐ కీలకపాత్ర
- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి27 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ పదవితో నాపై మరింత బాధ్యత పెరిగిందని, యువతకు, ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తానని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దేశ చరిత్రలో 31 ఏళ్ల చిన్న వయస్సులో తనకు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఇతర ఎమ్మెల్యేలు,నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్న, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్‌యుఐను సన్నద్ధం చేయడానికి మహబూబ్‌నగర్ నుంచే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఎస్‌యుఐ నాయకులు ప్రతి ఓటరు వద్దకు వెళ్లి కాంగ్రెస్ సిద్ధాంతాలు, కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. ప్రతి యువకుడిని చైతన్యపరిచి ప్రతి పార్లమెంట్ నుంచి లక్ష మెజార్టీకి తక్కువగా కాకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందామని అన్నారు.ముఖ్యంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడిగా అత్యధిక సమయం కేటాయించి వంశీచంద్‌రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమావేశంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు,దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, జిల్లా మీడియా సెల్ సిజె బెనహర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేష్, నాయకులు లలిత్ యాదవ్, కృష్ణవర్ధన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బల్మూర్ వెంకట్

## సౌభాగ్య దేవి జ్ఞాన యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కల్వకుర్తి, జనవరి 27 ప్రభాతవార్త:** హైదరాబాద్ కర్మన్‌ఘాట్‌లో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన సౌభాగ్య దేవీ జ్ఞాన యజ్ఞంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ఆశీర్వచనాలు అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డికి ఘన సన్మానం



సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**వెల్దండ, జనవరి27 ప్రభాతవార్త:** కలెక్టర్ ఉదయ్‌కుమార్ చేతుల మీదుగా గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ వార్డు సభ్యులు, ప్రజలు, పంచాయతీ సిబ్బంది సహకారంతోనే గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు దక్కిందన్నారు. అదే విధంగా ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, పంచాయతీ కార్యదర్శి గిరిలను సన్మానించారు. సన్మానించిన వారిలో రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు జైపాల్ నాయక్, గోపాల్‌నాయక్, క్యాసారపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, నారాయణరెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, శంకర్, ఎర్ర శ్రీను ముదిరాజ్, యాదగిరి, జహేదా, శంకర్, పిల్లి దేవేందర్, బాలకృష్ణ, సమీర్ అహ్మెద్ షేక్, శేఖర్, శివ, మల్లేష్, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయశాఖ సూచనల మేరకు ఎరువులు వాడాలి



**లింగాల, జనవరి 27 ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనల మేరకు ఎరువులు వాడాలని వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి కోరారు. శనివారం మండల పరిధి లోని అవుసలికుంట గ్రామంలోని వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారినాగార్జునరెడ్డి మాట్లాడుతూ వరి ప్రస్తుతం నాటే దశ నుండి పిలకల దశలో ఉందన్నారు. యూరియా ఎకరాకు 35 కిలోల చొప్పున ఉపయోగించుకోవాలని రైతులకుసూచించారు. తగిన మోతాదులో వరి పంటలకు నీటిని అందించాలని కోరారు. క్షేత్రస్థాయిలోపంటల వివరాలనుఏఈఓల వద్దనమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు.

## శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**బిజినేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో పుష్యమాసం శనివారం శ్రీసార్థా సప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిలఅభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ పుష్యమాసంలో శనీశ్వర స్వామిని దర్శించడం, పూజించడం, కీర్తించడం విశేష పుణ్యఫలితం అన్నారు. పుష్యమాసంలో భక్తుల జన్మరిత్యా, గోచర రిత్యా అర్ధాష్టమ శని, అష్టమశని, ఏలినాటి శని గ్రహదోషాలు తొల గులకు, శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వుల నూనె, జిల్లెడుపూలు, జమ్మి ఆకులతో శనీశ్వర స్వామిని పూజించారు. పరమ శివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యే కంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం మహాగణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తర, అర్చనలు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గోపాలరావు, గ్రామ సర్పంచ్ వంగ సుదర్శన్ గౌడ్, ఆలయ కమిటి సభ్యులు, వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సాయి, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్ పరిశీలించిన తహసీల్దార్



**బిజినేపల్లి, జనవరి27 ప్రభాతవార్త:** బిజినేపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఏర్పా టు చేసిన తాత్కాలిక ఆధార్ సెంటర్‌ను శనివారం తహసిల్దార్ శ్రీరాములు పరిశీలించారు. మండలంలోని ప్రజలు ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకుని తమ ఆధార్‌లో పేరు మార్పిడి చిరు నామా తమ పిల్లలనూతన ఆధార్‌కార్డులో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఈ ఆధార్ సెంటర్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఆధార్‌లో ఫొటో దిగింది గాను రోజువారిగా 40 టోకెన్లు అందించినట్లు తెలిపారు. టోకెన్లు పొందిన వారికి మాత్రమే ఆధార్ సెంటర్‌లో మార్పు లు, చేర్పులు ఉంటాయని వివరించారు. పూర్తిస్థాయిలో ఆధార్ సెంటర్ ఉంచాలని మండల ప్రజ లు తహసిల్దార్‌ను కోరారు. ప్రజల విజ్ఞప్తిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురా అన్నట్లు తహసిల్దార్ వివరించారు. తహసిల్దార్ వెంట డిప్యూటి తహసిల్దార్ రాజ్‌కుమార్, ఆర్ఐ బాలరాజు, కళ్యాణ్, భగవంతు, మహేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



**లింగాల, జనవరి27 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కోమటి కుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు అంజిలాల్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు శనివారం బహు మతులను అందజేశారు. విద్యార్థులకు ఆటల పోటీలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర రావు, కోమటికుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శివాజీ, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం సభ్యులు కృష్ణ, ముస్తఫా, ఖాసీం, కుర్మయ్య, నరేష్, శ్రీరాములు, సుదర్శన్, ఆంజనేయులు గౌడ్, వెంకట్‌గౌడ్, ఖాదర్ సహకారంతో ఆట పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావును కోమటికుంటకాంగ్రెస్ పార్టీతరపున శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడితిరుపతి, విజయ్, అనిల్, అంగన్‌వాడి టీచర్ సువర్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమస్థానం

**లింగాల, జనవరి 27 ప్రభాతవార్త:** కాలుష్య నివారణ చర్యలు, ప్రకృతికి, జంతువులకు ఏ విధంగా సహకరిస్తాయనే అంశంపై జిల్లా స్థాయిలో ఈనెల 22న జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాల కె.శివ 9వ తరగతి విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయులు శేఖర్ తెలిపారు. శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా విద్యాశాఖాధికారి విద్యార్థిని అభినందించి, మెరిట్ సర్టిఫికెట్, మెమెంటోను అందజేశారని ఆయన తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థి శివను ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, అరవింద్, శంకరయ్య, ఎ.శ్రీను, పురుషోత్తం, సుందరయ్య, పరశురాములు, పిడి స్వరూప, విష్ణు, సునితమ్మ, నిరంజన్, చాంప్లి, రవికుమార్, అశ్రఫ్, అహ్మద్ హుసేన్, ఫర్హానా, అబ్దుల్లా, రహీమా, కృష్ణయ్య పాల్గొన్నారు.



విద్యార్థి శివను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం విద్యార్థులు

## అట్టహాసంగా ప్రారంభమైన వజ్రోత్సవ వేడుకలు

**బిజినేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త:** పాలెం విద్యా సంస్థల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటిరోజు పాలెం లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆడిటోరియం ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఉదయం శ్రీ విష్ణు సహస్ర పారాయణం సామూహికంగా అధ్యాపకులు కట్టా రవికుమార్ విద్యార్థులతో సామూహిక పఠనం నిర్వహించారు. పాలెం విద్యా సంస్థల విద్యార్థులు అధ్యాపకులచే సుబ్బయ్య విగ్రహానికి పూల అలంకరణ చేశారు. పాఠశాల విద్యార్థులచే ప్రభాతభేరి, శోభాయాత్ర ప్రధాన రోడ్డు నుండి దేవాలయ ఆడిటోరియం వరకు నిర్వహించారు. శ్రీ అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి దర్శనం ప్రత్యేక పూజలు చేశారు. అవదాని మద్దూరి రామమూర్తిచే అష్టావధానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ రంగాచార్యులు వహించారు. ఈ అష్టావధానం పూర్వ విద్యార్థులను, కవులను పలువురిని ఆకర్షించింది. పూర్వ



తోటపల్లి సుబ్బయ్యకు నివాళి అర్పిస్తున్న పూర్వ విద్యార్థులు



అష్టావధానం కార్యక్రమంలో పాల్గొన్న కవులు

విద్యార్థులచే కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అష్టావధానంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత చేకూరుతుందని అధ్యాపకులు తెలిపారు. మన తెలుగు సంస్కృతి పూర్వ విద్యార్థులలో ఉట్టి పడిందని అన్నారు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రత్యేక కార్యక్రమాలు కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో వజ్రోత్సవాల కమిటి అధ్యక్షులు బి. బుడ్డయ్య, కార్యదర్శులు కె.మోహన్‌బాబు, డా. మల్లికార్జున్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కృష్ణగౌడ్, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, గాడి సురెందర్, గోపాలస్వామి, కట్టారవికుమార్, విద్యార్థులు, కవులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు బంధు వెంటనే విడుదల చేయండి

### - మీడియాతో బీఆర్ఎస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**భూత్పూర్, జనవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి యాభై రోజులు దాటుతున్నా గత ప్రభుత్వం రైతు సంక్షేమం కోరి ప్రవేశపెట్టిన రైతు బంధును సీఎం నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టిమురళిధర్‌గౌడ్, మేకల సత్యనారాయణ విమర్శించారు. శనివారం వారు భూత్పూర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో హామీలిచ్చిందని, వాటిలో రైతు బంధు కూడా ఉందని కాంగ్రెస్ అధికారం చేపట్టి యాభై రోజులు దాటుతున్న రైతు బంధు అందరికి ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇదివరకు మూడెకరాల లోపు వారికి ఎకరానికి రు.5వేల చొప్పున ఇచ్చారని నాలుగు, ఐదెకరాల రైతులకు ఇంతవరకు ఇవ్వనే లేదని విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఓ మీడియా ప్రతినిధి రైతు బంధు అంశాన్ని ప్రస్తావించగా ఖరైతు బంధు రాలేదని, ఇవ్వలేదని అన్నవాడిని చెప్పుతో కొట్టండిగఅని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బాధ్యతయుతమైన ఓ మంత్రి పదవిలో ఉండి రైతు బంధు రాలేదని అన్నవాడిని చెప్పుతో కొట్టండని అనడం మంత్రి స్థాయి తగదని హితవు చెప్పారు. కక్ష సాధింపు చర్యలు మాని ప్రజా సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తూర్ సురేష్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, గడ్డం భీమాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ గెస్ట్ లెక్చరర్ల జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**- గెస్ట్ లెక్చరర్లకు ఆటో రెన్యూవల్ మరియు 12 నెలలకు కన్సాలిడేటెడ్ పే ఇవ్వాలి : రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర ఈశ్వర్‌లాల్**



నూతనంగా ఎన్నికైన గెస్ట్ లెక్చరర్ల జిల్లా కమిటీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి27 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన అతిథి అధ్యాపకులు శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఐడీ కళాశాలలో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర ఈశ్వర్‌లాల్ పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో గెస్ట్ లెక్చరర్లకు రూ.42వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ హామీని సత్వరమే అమలు చేయాలన్నారు. గెస్ట్ లెక్చరర్లను ప్రతి సంవత్సరం డెమో ద్వారా ఎంపిక చేసే ప్రక్రియకు స్వస్తి పలికి పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకులనే ఆటో రెన్యూవల్ చేయాలని, గతంలో హైకోర్టు 2019 సంవత్సరంలో ఆటో రెన్యూవల్ చేసుకోవచ్చునని, ఇచ్చిన తీర్పును ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. గెస్ట్ లెక్చరర్ల జిల్లా అధ్యక్షులుగా సతీష్ కుమార్ (ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల), జనరల్ సెక్రటరిగా ముజఫర్ (సైన్స్ కళాశాల), కోశాధికారిగా రమేష్, ఉపాధ్యక్షులుగా యాదగిరి, గాయత్రి, సోఫి పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా చంద్రశేఖర్, దశరథం, నరేష్, మీడియా ఇన్‌చార్జిలుగా పరమేశ్వర్, యాదగిరి, సెక్రటరీలుగా రేవతి, వెంకటస్వామి, ప్రవళిక, స్వామిసాగర్, ప్రచార కార్యదర్శిగా శంకర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులుగా మల్లేష్, మధులను ఎన్నుకున్నారు.

## బిసిలు పాలన పగ్గాలు చేపట్టడానికి అర్హులు కారా..?

● **బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్**



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న బిసిసేన నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 27 ప్రభాతవార్త :** బిసిలు పాలక పగ్గాలు చేపట్టడానికి అర్హులు కారా, కేవలం రాజకీయ పార్టీల పల్లకి మోసే కూలీలుగానే ఉండాలా అని బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ ప్రశ్నించారు. బిసిలకు అన్యాయం చేసే రాజకీయ పార్టీలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిసిలు తగిన గుణపాఠం చెబుదామని బిసి శ్రేణులకు పిలుపునిచ్చారు. శని వారం పాలమూరు యూనివర్సిటీలో అడిగితే వచ్చేది శూన్యం, పోరాడితేనే రాజ్యాధికారం గోడపత్రిక ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 65 శాతంపైగా ఉన్న బిసిలకు జనాభా దామాషా ప్రకారం పాలనలో భాగ స్వామ్యం లేకపోగా అగ్రవర్ణ రాజకీయ పార్టీలలో నామినేటెడ్ పదవులకు కూడా నోచుకోవడం లేదని సామాజిక న్యాయస్ఫూర్తికి విరు ద్ధమని మండిపడ్డారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు బిసిలకే కేటా యించాలని, రేపు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వస్తున్న కేంద్రమంత్రి అమిత్ షా మహబూబ్‌నగర్ పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థిగా బిసిలకే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. బిసి వ్యతిరేక నిర్ణయం తీసుకునే పార్టీలకు ఓటమి తథ్యమని హెచ్చ రించారు. కార్యక్రమంలో బిసిసేన జిల్లా అధ్యక్షులు బాలస్వామి, గాలన్న, విద్యార్థి బృందం చిక్కొండ ఆంజనేయులు యాదవ్, అజయ్‌బాబు, గొడుగు నరసింహులు, మహేష్, భరత్ బాబు, అంజప్ప, శ్రీశైలం, నవీన్, తాయప్ప, సాయి పాల్గొన్నారు.

## ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డిని కలిసిన వనపర్తి టౌన్ అధ్యక్షులు



**వనపర్తి టౌను జనవరి 27 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ వనపర్తి మాజీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎద్దుల రాజ వర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా వనపర్తి నియోజకవర్గ మండల అధ్యక్షులు కలవడం జరిగింది వనపర్తి పట్టణ జిజెపి అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోన తర్వాత కష్టకాలంలో వనపర్తి జిల్లాకు అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత ఎన్నో రకాలుగా పార్టీని ముందుకు నడిపించి రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతంగా చేస్తు అన్ని మండలాల అధ్యక్షులతోనా సమన్వయం ఏర్పరచుకోని మండలాలలో పార్టీ విజయవంతగా ఎదిగి కిందిస్థాయి ప్రజల్లోపల కూడా నరేంద్ర మోడి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ గణనీయంగా ఓటు శాతాన్ని పెంచుకొని అన్ని మండలాలలో పార్టి కార్యక్రమాలు విజయవంతంగా నడవడానికి కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. వారు ఇక ముందు కూడా పార్టీలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పూలబోకే అందించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి టౌన్ అధ్యక్షులు బచ్చురాము, పెబ్బేరు రూరల్ అధ్యక్షులు భగవంతు యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు వెంకటస్వామి, ఘనపూర్ మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి, గోపాల్ పేట మండల అధ్యక్షులు అరవింద్‌రెడ్డి, పెద్దమందడి మండల అధ్యక్షుడురమేశ్ కలవడం జరిగింది. రాబోయే పార్లమెంటు బిజెపి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కచ్చితంగా నాగర్‌కర్నూల్ సీటు కైవసం చేసుకుంటుందని ప్రజలు తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని బచ్చురాము తెలిపారు. భారతదేశంలో నరేంద్రమోడీ నాయకత్వంలో 400 సీట్లు పైగా పార్లమెంటు సీట్లు రావడం కచ్చితంగా వస్తున్నాయనిప్రజలు తీర్పుఇవ్వడానికి సిద్ధంగాఉన్నారని మరోసారి నరేంద్ర మోడీని దేశ ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి



**అలంపూరు జనవరి 27 ప్రభాతవార్త:** ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున తరలి రావాలని నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఇంచార్జి ఎం.సీ.కేశవ రావు పిలుపునిచ్చారు. శనివారం అలంపూరు చౌరస్తాలో బీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాబోతున్నారు. ప్రతి కార్యకర్త బహుజన వాదులు, స్వేరో నాయకులు అంబేద్కర్ భావాజాలం కలిగిన నాయకులు ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాస్తు నాగరాజు, అలంపూరు నియోజకవర్గ అధ్యక్షులు తిరుపాల్, బిఎస్పి సీనియర్ నాయకులు బోరవెల్లి మహేశ్, రాజోలి మండలం అధ్యక్షులు వెంకటేశ్, ఉండవెల్లి మండల అధ్యక్షుడు ప్రభుదాస్, అనోక్ తదితరులు ఉన్నారు.

## పుట్టపల్లి ఆలయనిర్మాణానికి కౌకుంట్ల సర్పంచ్ రూ.లక్ష విరాళం

**దేవరకద్ర, జనవరి27 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం పుట్టపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ ఆలయనిర్మాణానికి కౌకుంట్ల సర్పంచ్ స్వప్నకిషన్‌రావు శనివారం రూ.1లక్ష విరాళాన్ని అందజేశారు. అట్టి విరాళాన్ని ఆయన ఆలయకమిటి సభ్యులు, గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామా ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందజేసిన కౌకుంట్ల సర్పంచ్ స్వప్నకిషన్‌రావును గ్రామస్థులు అభినందించారు. శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావు, యాదవరెడ్డి, అనంతరెడ్డి, కొండన్న, శేఖర్, కృష్ణారెడ్డి, అజ్మీర్, యూత్ కాంగ్రేస్ నాయకుడు నరేశ్, ఓబిసి అధ్యక్షుడు పాపిగాని అంజనేయులు, వారు సభ్యుడు రవీందర్‌రెడ్డి, లైనమెన్ నరసింహ్ములు, జానకిరాములులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబసభ్యులకు పరామర్శ

**దేవరకద్ర, జనవరి 27 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం డోకూర్‌లో ఓబిసి మండల అధ్యక్షుడు రాజు కుటుంబసభ్యులను శనివారం బీజేపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. గ్రామంలో ఇటీవల రాజు తల్లి మృతిచెందారు. ఈ విషయం తెలుసుకొన్న పవన్‌కుమార్‌రెడ్డి పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డితో కలసి గ్రామానికి వెళ్ళి రాజు కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మహిళా మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 27 ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళా గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం 4 గంటలకు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో బస్సు ఎక్కి అచ్చంపేటకు వెళ్తున్న క్రమంలో డిపో సమీపంలో బల్మూర్ మండలం జిన్‌కుంట గ్రామానికి చెందిన గోరంట్ల బంగారమ్మ(42) మహిళాకు గుండెపోటు వచ్చింది. బస్సులో ప్రయాణీకులు గమనించి ఆర్టీసీ బస్సులోనే జనరల్ ఆసుపత్రికి మహిళాను తరలించారు. డాక్టర్లు బంగారమ్మను పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు.

## రూ.9649 ధర పలికిన కందులు

**దేవరకద్ర, జనవరి27ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు శనివారం రైతులు 13 కింటాళ్ళ కందులను విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.9649 ధర పలికింది. అతితక్కువగా రూ.9519 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## నేటి నుంచి అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 27 ప్రభాతవార్త:** అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ పరిధిలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు సంబంధించి కౌన్సిలింగ్ తరగతులు జనవరి 28 నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ చౌరస్తాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమవుతున్నట్లు నార్‌కర్నూల్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాసులు తెలిపారు. కావున విద్యార్థులు ప్రతి ఆదివారం, 2వ శనివారంలో కళాశాలలో నిర్వహించబడే తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా 2023-24 విద్యా సంవత్సరంకు కొత్తగా డిగ్రీ అడ్మిషన్ తీసుకోవాలనుకునేవారు చివరి అవకాశంగా జనవరి 31వరకు ఈ అవకాశం ఉందని, మరిన్ని వివరాలకు 7382929779 నెంబరును సంప్రదించవచ్చునన్నారు.

## హోం మంత్రి అమిత్‌షా పాలమూరు పర్యటన వాయిదా

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 27 ప్రభాతవార్త:** అత్యవసర పనుల వల్ల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన వాయిదా పడిందని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాలమూరు పర్యటన వాయిదా పడిందని దీంతో నేడు జరగాల్సిన పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కమిటి సమావేశం వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి సమావేశ వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

## భౌతికకాయానికి నివాళులర్పించిన ట్రస్టు చైర్మన్ సోమనాద్రి

**ఇటిక్యాల జనవరి 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి కేంద్రానికి చెందిన నాగరాజు శెట్టి పదవ పటాలంలోని సాయుధ చైతన్య పాఠశాలలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన తండ్రి శేషయ్య శెట్టి 70 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి శేషయ్య శెట్టి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వీరి వెంట భాస్కర్ రెడ్డి, యువరాజు, కురువ లక్ష్మన్న తెలుగు ఆంజనేయులు కురువ చిన్న ఈరన్న, బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**అలంపూరు జనవరి 27, ప్రభాతవార్త:** రాజోలి మండలానికి ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కాలేజ్ సాధన సమితి సభ్యులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదార రాజనర్సింహా, జిల్లా కలెక్టర్ సంతోష్‌కి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. శనివారం అలంపూరు చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రి పరిశీలనకి మంత్రి వచ్చారు. రాజోలి మండలం ఏర్పడి 7 సంవత్సరాలు అయ్యిందని 11 గ్రామాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు సుదూర ప్రాంతాలకు వెళ్తున్నారన్నారు. విద్యార్థుల ప్రయోజనాలు దృష్ట్యా కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.

## కనిమెట్టలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**కొత్తకోట జనవరి27 ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో శనివారం 7వ, 8వ వార్డులో వోల్టేజ్ సమస్య ఉన్నందున గ్రామ సర్పంచు గాదం రాణీ పరమేశ్ నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. గ్రామంలో గత కొంత కాలంగా విద్యుత్ వోల్టేజ్ ఉండేదని ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ద్వారా లోవోల్టేజ్ సమస్యను తీర్చమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సరుకుల సుజాత, బలరాం రాజు, లైన్మెన్ వసంత, కాలనీవాసులు తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## హాస్టల్ విద్యార్థులకు విహారాయాత్ర

**కొత్తకోట జనవరి 27 ప్రభాతవార్త:** జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల సంక్షేమ వసతి గృహ బాలుర/బాలికల విద్యార్థులు శనివారం విహార యాత్రకు బయలుదేరినట్లు సాంఘీక సంక్షేమ వసతి గృహ అధికారి బెనర్జీ తెలిపారు. ఈ విహారయాత్రకు బయలుదేరుతున్న బస్సును జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని ఎ.సుశిత జెండా ఊపి యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు సమాజం పట్ల అవగాహన, సామాజిక విలువలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన టెక్నాలజీని పరిచయం చేయుటకు ఈ విజ్ఞాన విహారయాత్రకు ఉపయోగకరంగా ఉంటుందని సుశీత తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారులు జీసీరాజు, యం.సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యేలు



**అల్లంపూర్ జనవరి27 ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం అలంపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి నియోజకవర్గంలో పర్యటించారు. అలంపూర్ జోగులాంబ ఆలయాల దర్శనానికి వెళ్తున్న మంత్రిని అలంపూర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే అబ్రహంతో పాటు కాంగ్రెస్ నాయకులు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. మంత్రి వెంట ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జడ్పీ చైర్మన్ సరిత , వనపర్తి మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి, వడ్డేపల్లి జడ్పీటీసీ రాజు తనగల సీతారామిరెడ్డి,మూగెన్న తదితరులు పాల్గొన్నారు.

## 30 నుంచి జములమ్మ పున: ప్రతిష్ట వేడుకలు

● ఫిబ్రవరి 2న అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన



జమ్ములమ్మ ఆలయం పున: ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతున్న దృశ్యం

**మక్తల్,జనవరి 27 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ ప్రజలకు ఆరాధ్యదైవం అయిన జములమ్మ ఆలయ పునర్నిర్మాణం పూర్తి కావడంతో ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నూతన జములమ్మ ఆలయం, విగ్రహ పున: ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మనసాని వెంకటేష్, సరళా దేవి దంపతులు తెలిపారు. కీ.శే. మనసాని రత్నమ్మ నరసింహ గుప్తా జ్ఞాపకార్థం నూతన ఆలయ పనులు దిగ్విజయంగా పూర్తిచేసి, అమ్మవారి ఆశీస్సులతో వేడుకలకు ముస్తాబు చేస్తున్నామని అన్నారు. ఈనెల 30వ తేదీన వాసవి ఆలయం నుంచి జములమ్మ విగ్రహాన్ని శోభాయాత్రగా తీసుకెళ్తామని, 31వ తేదీన గోపూజ, జలాధివాసం, ఫిబ్రవరి 1న ధాన్యాదివాసం, శయ్యాదివాసం,ఫిబ్రవరి 2వ తేదీన జములమ్మయంత్రం, విగ్రహ పున: ప్రతిష్టాపన,అనంతరం మహామంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ ఉంటా యని మక్తల్‌పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## యాసంగిలో వరి నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్న రైతులు





వరి నాట్లు వేస్తున్న కూలీలు

**పెద్దమందడి, జనవరి27, ప్రభాతవార్త:** యాసంగిలో వరి నాట్లు వేసేందుకోసం అన్నదాతలు సిద్దమవుతున్నారు.ఖరీఫ్‌లో వరి పంటను పండించిన రైతులు ఆ పంట అయిపోగానే వరి తుకాలు పోసుకొని ప్రస్తుతం నాట్లు వేసేందుకు సన్నద్దమవుతున్నారు.బోర్లు,బావులు,చిన్న చిన్న చెరువుల కింద వరి పంట పండించడం కోసం సిద్దమయ్యారు.బోర్లు,బావుల కిందనే కరిగెటను సిద్దం చేసుకుంటున్న రైతు బోర్లు,చెరువులు,బావుల కింద వరి పండించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. పామిరెడ్డిపల్లి, జంగమాయపల్లి, బలిజపల్లి, దొడ గుంటపల్లి,అల్వాల గ్రామాల్లో వరినాట్లు వేయడం కోసం కరిగెట్టు చేసుకొని నాట్లు వేసే పనుల్లో రైతులు,కూలీలు నిమగ్నమయ్యారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్



విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాడ్లను అందజేస్తున్న కౌన్సిలర్ అక్కమ్మ

**పెబ్బేరు,జనవరి 27,ప్రభాతవార్త:** విద్యతోనే ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కౌన్సిలర్ అక్కమ్మ అన్నారు.జాతీయ కుటుంబ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా శనివారం ఆమె ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు సంపాదన కన్న అక్షర జ్ఞానం ముఖ్యమన్నారు.తల్లిదండ్రులు ఎంత సంపాదన ఇచ్చిన వారి దగ్గర ఉంటుందో లేదో కానీ అక్షర జ్ఞానం ఇస్తే తరతరాలు అక్షర సంపాదకులవుతారని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఉన్నారు.

## ఘనంగా మాజీ జడ్పీటీసీ జన్మదిన వేడుకలు



**కొత్తకోట,జనవరి 27,ప్రభాతవార్త:** కొత్తకోట మాజీ జడ్పీటీసీ ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపుణులు పిజె బాబు జన్మదిన వేడుకలు కొత్తకోట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిలుగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరైన జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కూరగాయల తిరుపతయ్య కోడలు,మనవడు రోడ్ ప్రమాదంలో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి.ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కొత్తకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో పీఆర్టియు టీఎస్ 2024 నూతన డైరీని ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు బోయజ్,కృష్ణారెడ్డి,కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిచుపల్లి యాదవ్,ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,మెస్త్రి శ్రీను,వేముల శ్రీనివాస్ రెడ్డి,మిషేక్,పీఆర్టియు సభ్యులు సూర చంద్రశేఖర్, సత్యనారాయణ,సూర సత్యనారాయణ, సునీల్,గోపాల్,లక్ష్మయ్య,నిర్మాలదేవి తదితరులు పాల్గొన్నారు.

### పులుల అభయారణ్యం కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం

# ముందస్తు అనుమతులు తీసుకోవాలి

● పులులు, వన్యప్రాణుల మనుగడకు ఎకో-సెన్సిటివ్ జోన్ కమిటీ ద్వారా మరింత భద్రత ● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 27 ప్రభాతవార్త:** అమ్రాబాద్ పులుల అభయారణ్యం చుట్టూ 10 కిలో మీటర్ల పరిధిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న జిల్లా ఎకో-సెన్సిటివ్ కమిటీ ద్వారా ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం ఉదయం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్య క్షతన ఎకో సెన్సిటివ్ జోన్ నిపుణుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీలోని లైన్ డిపార్ట్‌మెంట్‌లు అయిన అటవీ శాఖ, రెవెన్యూ, వ్యవసాయ, రోడ్లు భవనాలు, నీటి పారుదల, భూ ఖనిజాలు, పంచాయతీ రాజ్ విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు కమిటీ సభ్యులుగా ఉంటారు. లైన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి జాతీయ పులుల అభయారణ్యం సున్నిత ప్రాంతాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంత పరిధిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్న కమిటీ నుంచి ముందస్తు అనుమతులు పొందాలని స్పష్టం చేశారు.పులుల అభయారణ్యం చుట్టు విస్తరించి ఉన్న రిజర్వ్ ఫారెస్ట్,మిగిలిన అటవీ ప్రాంతం నుంచి 10 కిలో మీటర్ల పరిధి వరకు 1986 పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించడం జరిగిందన్నారు. అమ్రాబాద్, పదరలోని అన్ని గ్రామాలు, అచ్చంపేట,బల్మూర్, ఉప్పునుంతల, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి, లింగాల మండల పరిధిలో కొన్ని గ్రామాల చొప్పున ఎకో సెన్సిటివ్ ప్రాంతాల్లోకి వస్తాయన్నారు.ఈ ప్రాంతంలో వ్యవసాయం, చేపల పెంపకం చేసుకోవచ్చునన్నారు. ఎట్టి పరిస్థితిలో బ్లాస్టింగ్ చేయడానికి వీలు లేదన్నారు.రోడ్ల విస్తరణ,విద్యుత్ లైన్,పారిశ్రామిక కార్యక్రమాలు చేపట్టడానికి ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రంగాపూర్ పరిధిలో 2, కొల్లాపూర్ పరిధిలో ఒకటి చొప్పున ఖనిజ కంపెనీలు ఉన్న విషయాన్ని మైన్స్ అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ కమిటీ ఆమోదం తప్పనిసరి అని ఆమోదం లేని పక్షంలో కమిటీ ద్వారా ఆమోదం తీసుకోవాలని, లేని పక్షంలో నిలిపివేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మైన్స్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, డి.ఎఫ్.ఓ రోహిత్‌గోపిడి, డీపీఓ కృష్ణ, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, నీటి పారుదల శాఖ అధికారి మురళి ఉన్నారు.

## విద్యార్థులు ఒక లక్ష్యంతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

- నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి27 ప్రభాతవార్త:** వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థులు ఒక లక్ష్యంతో పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు సూచించారు.నాగర్‌కర్నూల్ పట్టణంలోని సుఖ జీవన్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో షెడ్యూల్ కులాల, వెనుకబడిన తరగతులు, అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో వసతి గృహాల్లో 10వ తరగతి చదివే 1000 మంది విద్యార్థులకు 10వ తరగతి వార్షిక పరీక్షలపై శనివారం అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ ప్రేరణ కార్యక్రమానికి డీఈఓ గోవిందరాజులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుందని, మిగిలిన 45 రోజుల సమయాన్ని వృధా చేయకుండా ప్రతి రోజు ప్రణాళికలు వేసుకొని సబ్జెక్టుల వారిగా చదువుకోవాలని సూచించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, ప్రతి సబ్జెక్టుపై దృష్టి సారించాలన్నారు. గత రెండు, మూడు సంవత్సరాల ప్రశ్నపత్రాలను సరి చూసుకోవాలన్నారు. ప్రతి రోజు కొంత సమయాన్ని రైటింగ్ ప్రాక్టీస్ మొదలు పెట్టాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌తో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. 10వ తరగతి పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో నాగర్‌కర్నూల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపాలన్నారు. ఇప్పటి వరకు నాగర్‌కర్నూల్ జిల్లా 10వ తరగతి పరీక్షల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిలా , దక్షిణ తెలంగాణలో నాగర్‌కర్నూల్ జిల్లా ఇప్పటి వరకు వెల్లడైన మొదటి స్థానంలో నిలిచిందని డీఈఓ గుర్తు చేశారు. అనంతరం పలువురు అధికారులు మాట్లాడి విద్యార్థులకు తగు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ పి.లక్ష్మణ్, డీఆర్డీఎ పీడీ నర్సింగ్‌రావు, జిల్లా అధికారులు శ్రీధర్‌జీ, రాంలాల్, ఉపాధ్యాయులు ఆనంద్‌ప్రసాద్, జహీరుద్దిన్, చంద్రమోహన్‌రెడ్డి, మల్లయ్య, వసతిగృహాల వార్డెన్‌లు తదితరులు ఉన్నారు.

## న్యాయవ్యవస్థ బలోపేతంతోనే అధునిక సమాజ నిర్మాణం

● ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.రజిని



**వనపర్తి టౌన్,జనవరి 27,ప్రభాతవార్త :** వనపర్తి పట్టణ పరిధిలోని నాగవరం శివారులో సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.రజిని జాతీయ కుటుంబ అక్షరాస్యత దినంను పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతోపాటు అన్ని రంగాలలోనూ రాణించి స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు.మహిళలు అనేక రకాలైనలువంటి హింసలకు గురి అవుతున్నారని వాటిని ధైర్యంగా ఎదురుకోవడానికి కఠినమైన చట్టాలు వచ్చాయన్నారు.అదే మాదిరిగా ర్యాగింగ్,బాల్య వివాహాలు,వరకట్న నిషేధం,గృహహింస,బాల కార్మికుల చట్టాలను ఆమె వివరించారు.న్యాయవ్యవస్థ బలోపేతంతోనే అధునిక సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు.జి.ఉత్తరయ్య,డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్,మాట్లాడుతూ మహిళలకు పురుషులతో సమానంగా పుట్టుకతోనే కుటుంబంలో ఆస్తిపై పూర్తి హక్కు వస్తుందని తెలియజేశారు.మహిళల స్వార్జిత ఆస్తిని,స్త్రీ ధనంగా వచ్చిన ఆస్తులను తన భర్త గాని కుటుంబ సభ్యులు గాని తన కొడుకు కూతురుకు గాని ఎలాంటి హక్కు ఉండదని తెలియ జేశారు.డేగల కృష్ణయ్య బార్ వైస్ ప్రెసిడెంట్ మరియు సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ మాట్లాడుతూ బాలికలలో అక్షరాస్యత శాతం పెంపొందితే వారు ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉందన్నారు.మహిళా సమస్యల పరిష్కారానికి సఖి కేంద్రాలు ఉపయోగ పడుతున్నాయని వీటి సేవలను వినియో గించుకోవాలన్నారు.న్యాయవాది నరేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వాలు ఎన్నో వసతులు కల్పిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి.అరుణ, వైస్ ప్రిన్సిపల్ జె.స్వప్న, అధ్యాపకులు బాలెం,వి.ఇందిర,డి.భారతి,డి.హలీమా విద్యార్థినిలు లోక్ అదాలత్ సిబ్బంది నాగరత్నమ్మ,శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

● కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్‌గౌడ్



**వనపర్తి ప్రతినిధి,జనవరి 27,ప్రభాతవార్త:** వెట్టి చాకిరీలో అస్తిత్వం కోల్పోతున్న విశేష కార్మిక వర్గ లోకానికి కొత్త జవసత్వాలు నింపుతూ నూతన కార్మిక చట్టాలకు ఊపిరిగా ఏఐటీయూసీ నాటి నుండి నేటి వరకు నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.శనివారం వనపర్తిజిల్లా కేంద్రంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ 2024 నూతన సంవత్సర వాల్ క్యాలెండర్స్ ను ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ నేతృత్వంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశంలో కార్మిక వర్గం లేకపోతే ఉత్పత్తి లేదని ఉత్పత్తి ఆగిపోతే అభివృద్ధి శూన్యమని అన్నారు.ఆధునిక ఈ కాలంలో దోపిడి కొత్త పుంతలు తొక్కుతూ కార్మికులకు తెలియకుండానే కష్టజీవులు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మారుతున్న రాజకీయ ఆర్థిక సామాజిక అంశాల పట్ల నిరంతరం చైతన్యవందమవుతూ శ్రమజీవులే పాలన దీషులుగా రాణించాలని అభిలాషించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఏఐటియూసి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా మద్దతునిచ్చి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తీవ్రమైన కృషి చేసిందని అన్నారు.కార్మికులకు కనిస వేతనాలు అందించేందుకు కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృషి చేసి తగిన నయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా నేత జి.రమేష్,ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులు శ్రీను,నరసింహ,లింగం శెట్టి,ప్రభాకర్ రెడ్డి,నరేందర్ బాలేస్వరి,బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి టౌన్,జనవరి 27,ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గ సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకుల కంటే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చి వారి అభిప్రాయాలు పావధానంగా విన్నారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం తపిస్తూ పార్టీ కార్యకర్తలకు కొంత సమయం ఇవ్వలేకపోయానని ఇక పై అనునిత్యం మీకు అందుబాటులో ఉంటానని,అన్నారు.ప్రతి పట్టణములో, గ్రామములో మనం ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని అందులో 90 శాతం పూర్తి అయినాయి కొన్ని అసంపూర్తిగా ఉన్నాయి వాటికి మన ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పూర్తి చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అభివృద్ధిని ఓర్వలేక అసూయతో నాపై దుష్ప్రచారం చేసి ఓడించారని నాయకులు,కార్యకర్తలు నా గెలుపు కోసం కృషి చేసారనివారి రాజకీయభవిష్యత్తు ఉన్నత స్థితిలో ఉంచుతానని అన్నారు .అదేవిధంగాప్రత్యేక అధికారులను నియమించకుండా సర్పంచుల పదవీ కాలం పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు.రాబోవు పార్లమెంట ఎన్నికలలోవిజయం కోసంఅహర్నిశలు శ్రమించికృషి చేద్దామని అన్నారు.



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

## కలెక్టర్‌చే అవార్డులు అందుకున్న ఉత్తమ ఉద్యోగులు



**చిన్నచింతకుంట,జనవరి 27 ప్రభాతవార్త:** తమ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన మండల ఉద్యోగులకు ఉత్తమ అవార్డులకు ఎంపిక కాగా శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రవినాయక్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన మండల మహిళా సమాఖ్య ఎపిఎం విష్ణుచారి, మండల ప్రజా పరిషత్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మోసిన్, కంప్యూటర్ ఆపరేటర్‌గా సేవలందిస్తున్న రఘులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు గాను ఉత్తమ ఉద్యోగిగా అవార్డు రావడం సంతోషాన్ని ఇచ్చిందని ఉత్తమ అవార్డులు అందుకున్న ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైనందుకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిఓ అనిల్‌కుమార్‌లు ఉత్తమ ఉద్యోగుల అవార్డును అందుకుంటున్న వారిని శాలువాలతో సత్కరించారు. మండల మహిళా సమైక్య ఎపిఎం విష్ణుచారి, ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకోవడంపై విసిలు విఓఎలు, మహిళా సంఘాల సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్‌లో సూపరింటెండెంట్‌గా సేవలందించిన మోసిన్, కంప్యూటర్ ఆపరేటర్ రఘులను తోటి ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని మాతృవందన యోజన మహిళలకు వరం

■ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మిశ్యామ్

**నారాయణపేట ప్రతినిధి,జనవరి27 ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న మాతృవందన యోజన మహిళలకు వరమని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మిశ్యాం సుందర్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పథకం ద్వారాఅంగన్‌వాడి లేదా ఎఎన్ఎంలతో గర్భిణీలు నమోదు చేసుకుంటే మొదటి విడతగా వెయ్యి రూపాయలు, 6 నెలల తరువాత 2వేలు, ప్రసవం తరువాత 3 వేలు వారి ఖాతాల్లో జమ వుతాయని తెలిపారు. అలాగే ఎప్పటిలాగే అన్ని చికిత్సలు ఉచితంగా అందు తాయని అన్నారు. అలాగే ప్రధాని నరేంద్రమోడీ దశాబ్దాల కాలంగా గత ప్రభుత్వాలు అణిచిపెట్టిన మహిళా బిల్లు తీసుకువచ్చి మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్న ఘనత ప్రధాని నరేంద్రమోడీదేనని అన్నారు. ట్రిపుల్ తలాక్‌ను రద్దుచేసి ముస్లిం మహిళలకు స్వేచ్ఛ కల్పించాలన్నారు.ముద్ర యోజనలో 68శాతం రునాలు ఇచ్చి ఉపాధి కల్పించారన్నారు. అంతే కాకుండా మహిళల కష్టాలు తీరుస్తానని మహిళలకు ఉజ్వల పథకంతో ఉచిత గ్యాస్ కనెక్షన్లు లక్షలాదిగా ఇచ్చారని తెలిపారు. సుకన్య సమృద్ధి యోజన మహిళలకు ఎన్నో అభివృద్ధి పనులను చేశారని అన్నారు. అలాంటి ప్రభు త్వంను మరోసారి ఏర్పాటు చేసేందుకు మహిళలంతా ప్రధాని నరేంద్ర మోడీకి అండగా నిలవాలని కోరారు.

## సర్పంచ్,ఉపసర్పంచులకు సన్మానం



సన్మాన కార్యక్రమం అనంతరం సర్పంచ్ ఉపసర్పంచ్‌లతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డి

**శ్రీరంగాపురం మండలం,జనవరి 27,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచ్ లను ఘనంగా సన్మానించడం జరిగింది.వీరి పదవి కాలం జనవరి 31వ తేదీన ముగియడం జరుగుతుంది.ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట హెడ్ కానిస్టేబుల్ కురుమయ్యగౌడ్‌కు ఘన సన్మానం



**కొత్తకోట,జనవరి 27,ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ కురుమయ్య గౌడ్ తమ విధులలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గణతంత్ర వేడుకలలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవర్ చేతులమీదుగా ఉత్తమ ప్రశంస అవార్డు అందుకోవడం జరిగింది.ఇందుకుగాను కొత్తకోట గౌడ సంఘం సభ్యులు కుర్మయ్యగౌడ్ దంపతులనుశాలువా పులమలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌గౌడ్, అఖిల భారత విశ్వహిందూ పరిషత్ సభ్యులు కూల్ డ్రింక్ జనార్దన్‌గౌడ్, కొత్తకోట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు గుండు వెంకటన్నగౌడ్,ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు పబ్బ నరేందర్ గౌడ్,మన్యం గౌడ్ రాచాల హరికుమార్‌గౌడ్,రాచాల శ్రీనివాస్‌గౌడ్,చక్రవర్తిగౌడ్,తిరుపతన్నగౌడ్, సురేష్‌గౌడ్,వెంకటేష్‌గౌడ్,లచ్చగౌడ్,గండురవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి



ఐమాక్స్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**చిన్నచింతకుంట,జనవరి 27 ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శనివారం కురుమూర్తి గ్రామంలో ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పాలన అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అన్ని రంగాలలో ముందుంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ నరేష్**

**పాలమూరు యూనివర్సిటీలో రోడ్డు భద్రతా వారోత్సవాలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 27 ప్రభాతవార్త:** రోడ్డు నిబంధన నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని మహబూబ్ నగర్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ నరేష్ తెలిపారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు 2024 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు మానవ తప్పిదాల వల్ల పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనర్థాలు జరుగుతాయని, కుటుంబాలు రోడ్డున పడతాయని కావున ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలన్నారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ నరేష్‌కు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు జ్ఞాపికను అందజేశారు. అడ్డాకులకు ఎన్ఎన్‌హెచ్ఎఐ సేఫ్టీ అధికారి రాకేష్‌గౌడ్ జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాలపై క్షుణ్ణంగా వివరించారు. ఆటోలో పరిమితికి మించి ఎక్కించుకోవద్దని అన్నారు. కార్యక్రమంలో పిజి ప్రిన్సిపల్‌చంద్రకిరణ్, ఎస్.రవికుమార్,ఎస్ఎన్ అర్జున్‌కుమార్, గాలెన్న, జ్ఞానేశ్వర్, శివకుమార్‌సింగ్, చిన్నాదేవి, రాఘవేందర్‌గౌడ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



ఎంవిఐ నరేష్‌కు జ్ఞాపికను అందజేస్తున్న విసి లక్ష్మికాంత్ రాథోడ్, రిజిస్ట్రార్

# అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర సుభిక్షంగా ఉండాలి

● వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**అలంపూర్ జనవరి27 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం పుష్కరాల సమయంలో ఆలయాల అభివృద్ధి కోసం వంద కోట్లు ఇస్తామని చెప్పి జోగులాంబ అమ్మ వారి సాక్షిగా ఇచ్చిన మాట తప్పారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. శనివారం జిల్లాలో మంత్రి పర్యటించారు. ముందుగా జోగులాంబ ఆలయాలను ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడి , జడ్పీ చైర్మన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ జిల్లా కలెక్టర్ సంతోష్ తో కలిసి మంత్రి దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజాస్వామ్యం పెరిడీల్లాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. అమ్మవారి సాక్షిగాసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను హామీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. అధికారులపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి అలంపూరు చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రి నిర్మించి అందుబాటులోకి తీసుకురాకుండా సరైన వసతులు ఏర్పాటు చేయకపోవడం పై సంబంధిత శాఖ అధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. హస్పిటల్‌లో నిర్మాణం గురించి జిల్లా కలెక్టర్ సంతోష్‌ని అడిగి తెలుసుకున్నారు. సరైన వైద్య పరికరాలు, వైద్య సిబ్బందిని నియమించాలని జిల్లా కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అపూర్వ చౌహాన్ , ఆర్డీవో చంద్రకళ, డిపిఆర్వో చెన్నమ్మ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి : మంత్రి



ఆసుపత్రి పనులను పరిశీలిస్తున్న జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజనరసింహ

**గద్వాల ప్రతినిధి,జనవరి27 ప్రభాతవార్త :** జిల్లాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందించి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. శనివారం సాయంత్రం గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్‌పల్లి సమీపంలో 300ల పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిలతో కలిసి పరిశీలించి మంత్రి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ చౌహాన్, ఆర్డీఓ చంద్రకళ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదలను నివారిద్దాం.. ప్రాణాలను కాపాడుదాం!

**దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టి చట్టపరంగా నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలి**

**సైబర్ నేరాలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి**

**జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి**



**వనపర్తి టౌన్,జనవరి27,ప్రభాతవార్త:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఇన్స్పెక్టర్ స్థాయి అధికార ఆధ్వర్యంలో జిల్లా ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరోను ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని,పోలీస్ ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఫస్ట్ రెస్పాండర్స్‌గా ఉండేందుకు హై వేల పై ఉన్న పెట్రోల్ బంకులు,దాబాల్లో పని చేసే వారికి,యువతకు,గ్రామస్థులకు ఫస్ట్ ఎయిగ్,సిపిఆర్ పై అవగాహన కలిగించాలని కోరారు.జిల్లాలో 11 బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం జరిగిందని,ఆయా ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పిఆర్,ఆర్అండ్‌బి శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా లో నమోదు అవుతున్నా ఆయా కేసులలో అధికారులు పకడ్బందీగా పారదర్శకంగా విచారణ చేపట్టాలని,అందుకు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పోలీస్ అధికారులకు తెలియజేశారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగులో ఉన్న కేసుల వివరాలను,యుఐ కేసులను అడిగి పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.తమ పరిధిలో జరిగే నేరాల లో పకడ్బందీగా విచారణ చేసి నింధితులపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు సూచించారు.కేసులు విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని,ప్రతి కేసులో పమగ్ర విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి కేసు విచారణలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని పకడ్బందీగా విచారణ చేపట్టాలని,ఆయా కేసులలో ఫైల్ లను పరిశీలించి ఎస్‌హెచ్‌ఓలకు తగు సూచనలు చేశారు.సిబ్బందితో మీటింగ్స్ ఏర్పాటు చేసి విధుల పట్ల ఎలా ముందుకు వెళ్ళాలో సూచనలు చేయాలని అన్నారు.ప్రతి వారం కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను ఖచ్చితంగా పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు వారికి తగు సూచనలు చేయాలని ఆదేశించారు.వర్టికల్ కు సంబంధించి సిబ్బందిపనితీరునురోజు వారిగాసమీక్షించుకోవాలని ఎస్సైలకు సూచించారు. నేరాల నియంత్రణలో చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.55 విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని,ఫైళ్లను క్రమ పద్దతిలో అమర్చుకోవాలని సూచించారు.ఈ నెల వారి సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ డి.ఎస్పీ ఆనందరెడ్డి,ఆత్మకూర్ సిఐ శ్రీరత్నం,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్,డీసిఆర్ డి ఎస్ఐ సంతోష్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు,పాల్గొనడం జరిగింది.



# గ్రామాలలో ప్రభుత్వ వక్ఫ్ భూములకు రికార్డులు ఉండాలి

**ప్రజల సంక్షేమం కోసం సమిష్టి బాధ్యతగా అధికార యంత్రాంగం పని చేయాలి : జిల్లా ఇంఛార్జి , వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**గద్వాల ప్రతినిధి,జనవరి 27 ప్రభాతవార్త :** ప్రజా అభివృద్ధికి పారదర్శకంగా ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా అధికారులందరూ సమిష్టి బాధ్యత వహించి పని చేయాలని ఉమ్మడి జిల్లా ఇంచార్జి రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో ఆరోగ్య, విద్య, నీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ఆరోగ్య, విద్య, నీటి పారుదల, రెవెన్యూ శాఖలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రతి మండలం ప్రతి గ్రామంలో సంబంధించి ప్రభుత్వ వక్ఫ్ భూములకు సంబంధించి రికార్డు ఉండాలన్నారు. ప్రభుత్వ భూములకు ఒరిజినల్ భూ రికార్డులు ఉండాలన్నారు. జిల్లా వైద్యాధికారులతో జిల్లాకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాలలో ఎన్ని ఎకరాలకు నీరు అందించారని అడిగి తెలుసుకున్నారు. గట్టు ఇరిగేషన్, జూరాల ప్రాజెక్టు, రాజోలి, నెట్టెంపాడు నాల్గు ప్రాజెక్టులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ తయారు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. విద్యకు, విద్యుత్‌కు సంబంధించిన అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఆర్డీఓ చంద్రకళ, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనర్సింహ

# అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజనరసింహ

**ఇటిక్యాల,జనవరి 27 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు జిల్లా ఇంఛార్జి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, అదనపు కలెక్టర్‌లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఆర్డీఓ చంద్రకళ, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. కొత్త ఎర్రవల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్‌కుమార్, స్థానిక సర్పంచ్ జోగుల రవితో కలిసి మంత్రి ప్రారంభించారు.అలాగే ఎర్రవల్లిలో 12లక్షల 60 వేల రూపాయలతో నిర్మించిన వైకుంఠధామం,బిసి కమ్యూనిటీ హాల్, శిలాఫలకం ఆవిష్కరణ, ఉండవెల్లి మండలం బొంకూర్ గ్రామంలో 16 లక్షల రూపాయలతో నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరణ, అలాగే రాజోలి మండలం పడమటి గార్లపాడులో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరణ. రాజోలు మండలం మాన్‌దొడ్డి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరణ, ఉండవల్లి మండలం బొంకూరు ప్రాథమిక పాఠశాలలో 21,86 వేల రూపాయలతో చేపట్టిన మన ఊరు మనబడి పనుల ప్రారంభోత్సవం శిలాఫలకం ఆవిష్కరణ, అలాగే బొంకూరు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో23 లక్షల 53 వేలరూపాలతో ఎప్పటికి మన ఊరు మనబడి పనుల ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరణ, కొండపల్లి మండలం కలగొట్ల గ్రామంలో 35 లక్షల రూపాయలతో నిర్మించి పూర్తయిన కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయం భవన ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరణ, భవనాల ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరణ, భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాలను మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద అధికారులు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ శిలాఫలకాల ఆవిష్కరణలను మంత్రి చేతుల మీదుగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత,అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఆర్డీఓ చంద్రకళ,జిల్లా వైద్యాధికారి శశికళ,ప్రోగ్రాండాక్టర్లు స్రవంతి, రాజు, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు డిఆర్‌డిఎ శాఖ అధికారులు,స్థానిక అధికారులు, ఇంచార్జి తహసిల్దార్ నందిని, ఎంపిడిఓ రాఘవ, డా. రమేష్, పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు, ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# గెస్ట్ లెక్చరర్లకు ఆటో రెన్యూవల్ మరియు 12 నెలలకు కన్సాలిడేటెడ్ పే ఇవ్వాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి27 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన అతిథి అధ్యాపకులు శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఐడీ కళాశాలలో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర ఈశ్వర్‌లాల్ పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో గెస్ట్ లెక్చరర్లకు రూ.42వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ హామీని సత్వరమే అమలు చేయాలన్నారు. గెస్ట్ లెక్చరర్లను ప్రతి సంవత్సరం డెమో ద్వారా ఎంపిక చేసే ప్రక్రియకు స్వస్తి పలికి పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకులనే ఆటో రెన్యూ వల్ చేయాలని, గతంలో హైకోర్టు 2019 సంవత్సరంలో ఆటో రెన్యూవల్ చేసుకోవచ్చునని, ఇచ్చిన తీర్పును ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. గెస్ట్ లెక్చరర్ల జిల్లా అధ్యక్షులుగా సతీష్ కుమార్ (ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల), జనరల్ సెక్రటరిగా ముజఫర్ (సైన్స్ కళాశాల), కోశాధికారిగా రమేష్, ఉపాధ్యక్షులు గా యాదగిరి, గాయాత్రి, సోఫి పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ లుగా చంద్రశేఖర్, దశరథం, నరేష్, మీడియా ఇన్‌చార్జిలుగా పరమేశ్వర్, యాదగిరి, సెక్రటరీలుగా రేవతి, వెంకటస్వామి, ప్రవళిక, స్వామిసాగర్, ప్రచార కార్యదర్శిగా శంకర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులుగా మల్లేష్, మధులను ఎన్నుకున్నారు.

# మన సంస్కృతి సాంప్రదాయాలు భావి తరాలకు అందిద్దాం..!

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

● గిరిజన్ భవన్ నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు

● మహబూబ్‌నగర్ జిల్లా కమిటి గిరిజన ప్రమాణ స్వీకారం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి27 ప్రభాతవార్త:** మన సంస్కృతి సాంప్రదాయాలు భావి తరాలకు అందిద్దామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి శనివారం సాయంత్రం స్థానిక గిరిజన భవన్‌లో జరిగిన జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం కమిటి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం నూతన కమిటి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ఈ గిరిజన భవన్ స్థలం 10 సంవత్సరాల క్రితం నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో రకాలుగా నాటి ప్రభుత్వానికి రిప్రెజెంటేషన్ సమర్పించి, ధర్నాలు చేసి సాధించుకున్నామని ఆయన గుర్తు చేశారు. కాని ఇప్పటికి గిరిజన భవనన పూర్తి కాకపోవడం బాధాకరమని ఆయన వాపోయారు. అందుకే గిరిజన భవన్ నిర్మాణానికి తన వంతుగా నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి 10 లక్షల రూపాయలు ఇస్తానని ఆయన ప్రకటించారు. నాకు ఆదివాసి లంబాడి గిరిజనులతో ప్రత్యేకమైన ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. గిరిజన భవన్‌లో అన్ని వసతులతో కూడిన రీడింగ్ రూం ఒకటి ఏర్పాటు చేసుకోవాలని అది పేద గిరిజన విద్యార్థుల కోసం, ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన చెప్పారు. నేడు మంచి స్థితిలో ఉన్న ఉద్యోగులు ఆదివాసి గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తోడ్పాటు అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుమతితో మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా ఏర్పాటు చేయడానికి పని చేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ఈ నెల 30న విద్యా మిత్ర పేరున ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ఆయన చెప్పారు. సేవాలాల్ మహరాజ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గుత్తిలో ఉన్న సేవాలాల్ మహరాజ్ జన్మించిన ప్రదేశాన్ని దర్శించడానికి సిద్ధంగా ఉన్నపక్షంలో మహబూబ్‌నగర్ నుండి ఉచితంగా ఒక బస్‌ను ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చంద్రనాయక్, రమేష్ నాయక్, ప్రవీణ్‌కుమార్, పరశురాం నాయక్, ఛత్రపతినాయక్, రమేష్, కె. లక్ష్మణ్‌నాయక్, రాజేష్‌నాయక్, రాజు పసుల తదితరులు పాల్గొన్నారు.



కమిటి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

# జిల్లా న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 27 ప్రభాతవార్త:** నిడుగుర్తి గ్రామం, జాజాపురం గ్రామంలో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతిగౌడ్, దత్తాత్రేయ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరు సమానమని మనం చట్టాన్ని గౌరవించినప్పుడే చట్టం మనకు మేలు చేస్తుందని, ఇది ధర్మంపై ఆధారపడిన ఉన్నది అందుకే ధర్మో రక్షతి రక్షిత: అన్నారని ఆయన తెలిపారు. భారత న్యాయ వ్యవస్థ, రాజ్యాంగం అందరికి అందాలనే ఉద్దేశంతో డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ వచ్చిందని ఈ వ్యవస్థ ద్వారా పేదలైన ప్రతి ఒక్కరు న్యాయం పొందవచ్చని తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకాల చట్టం, ఆర్ఓఆర్ చట్టం, రైతు చట్టాలు, కౌలుదారి చట్టం గురించి మాట్లాడారు. రైతులు ముఖ్యంగా తమ ఆదాయ వనరుల పెంపుదల కోసం కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం లాంటివి చేపట్టాలని ఆయన కోరారు. అదేవిధంగా విత్తనాల చట్టం, రూల్స్, రైతుల కోసం ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వాలు రైతుల సాగుబడి ఖర్చుల కోసం రైతు బంధు, కిసాన్ సమ్మాన్ యోజన పథకాలు ఉన్నాయని కనీసం మద్దతు లాంటి ఉన్నాయని వాటిని ఉపయోగించుకుని రైతులు అభివృద్ధి చెందాలని వారు కోరారు. నకిలీ విత్తనాలు, మందులు, రసీదులు, సాగుచేసే విధానం,రైతుబంధు, ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్, ఎరువుల చట్టం, భూమిసాగు విధానం, రైతు చట్టాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక చట్టం, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్ల చేస్తే పెద్దవారిపై తప్పుగా తల్లిదండ్రుల నిర్వహణ ఆడది అబల కాదు ఆదిశక్తి, స్త్రీ, పురుష ఆధిక్యత, వరకట్న వేధింపులు, సచ సెంటర్, వోల్డేగే హోమ్, వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిఫెన్స్ కౌన్సిల్స్ లక్ష్మిపతిగౌడ్, దత్తాత్రేయ, శృతి, గణేష్‌రెడ్డి, ప్రశాంతి, మండల అగ్నికల్చర్ ఆఫీసర్ శరచ్చంద్ర, పార లీగల్ వాలంటీర్స్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



హాజరైన పబ్లిక్ అసిస్టెంట్ ప్రాసిక్యూటరు



మాట్లాడుతున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్

# కాంగ్రెస్ ఖాతాలోకి పాలమూరు మున్సిపాలిటీ

**అవిశ్వాసానికి మద్దతు తెలిపిన 32 మంది కౌన్సిలర్లు**



**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి27 ప్రభాతవార్త:** ఎట్టకేలకు మహబూబ్‌నర్ మున్సిపాలిటీలో అవిశ్వాసం నెగ్గింది. పాలకవర్గంపై మున్సిపల్ ఛైర్మన్‌కు వ్యతిరేకంగ 32 మంది కౌన్సిలర్లు గతంలోనే అవిశ్వాసాన్ని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు శనివారం అవిశ్వాసంపై సమావేశం నిర్వహించగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని మొత్తం 40 మంది కౌన్సిలర్లకుగాను 36 మంది అవిశ్వాసానికి మద్దతుగా తీర్మాణం చేశారు. దీంతో కాంగ్రెస్, ఎంఐఎం, బిఆర్ఎస్ మొత్తం కలిపి 36 మంది ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాసానికి మద్దతు ప్రకటించారు. బిఆర్ఎస్‌కు చెందిన16మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు పలకడం గమనార్హం.

**బిఆర్ఎస్ విఫలయత్నం:** మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ అవిశ్వాస తీర్మానాన్ని విఫలం చేసేందుకు సర్వ ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. అయితే గతంలోనే మంత్రికి వ్యతిరేకంగా బిఆర్ఎస్‌లో ఉన్న కౌన్సిలర్ ఆనంద్‌గౌడ్ కొంతమంది కౌన్సిలర్ల మద్దతును కోరి పార్టీని విభేదించి అవిశ్వాసం వైపు అడుగులు వేశారు. శనివారం మున్సిపల్ సమావేశంలో అవిశ్వాసం నెగ్గడంతో ఛైర్మన్ కెసి నర్సింలు, వైస్ ఛైర్మన్ తాటి గణేష్ పదవులను కోల్పోయారు. అంటే త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి పార్టీకి మద్దతుగా ఉన్న వారికి ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవి కట్టబెట్టనున్నట్లు సమాచారం.

## విద్యార్థులకు బహుమతులు అందజేత

**లింగాల, జనవరి27 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కోమటి కుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు అంజిలాల్ తెలిపారు. గెలుపొం దిన విద్యార్థులకు శనివారం బహు మతులను అందజేశారు. విద్యార్థులకు ఆటల పోటీ లను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర రావు, కోమటికుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్య క్షులు శివాజీ, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం సభ్యులు కృష్ణ,ముస్తఫా, ఖాసీం,కుర్మయ్య, నరేష్, శ్రీరాములు, సుదర్శన్, ఆంజనేయులు గౌడ్,వెంకట్‌గౌడ్, ఖాదర్ సహకారంతో ఆట పోటీ లను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావును కోమటికుంటకాంగ్రెస్ పార్టీతరపున శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడితిరుపతి, విజయ్, అనిల్, అంగన్‌వాడి టీచర్ సువర్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**దేవరకద్ర,జనవరి 27 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం డోకూర్‌లో ఓబిసి మండల అధ్యక్షుడు రాజు కుటుంబసభ్యులను శనివారం బీజేపి మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు.గ్రామంలో ఇటీవల రాజు తల్లి మృతిచెందారు.ఈ విషయం తెలుసుకొన్న పవన్‌కుమార్‌రెడ్డి పార్టీ దేవరకద్ర నియో జకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డితో కలిసి గ్రామానికి వెళ్ళి రాజు కుటుంబసభ్యులను పరామర్శించారు.అలాగే మృతురాలి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.